RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే

దిన పత్రిక

**మంచిమాట**

మంచిమాట దానం లాంటిది,
ప్రతిఫలంగా పుణ్యాన్ని అందిస్తుంది.
చెడ్డమాట అప్పులాంటిది, ప్రతిగా
వడ్డీ చెల్లించాల్సి వస్తుంది.

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 245
గురువారం, ఆగస్టు 20, 2026 , పేజీలు - 4 వెల : 2/-

# విదేశాలకు సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 19:** ముఖ్యమంత్రి రేవంత్ విదేశీ పర్యటన ఖరారైంది. ఈ రోజు (బుధవారం) ఢిల్లీలో జరగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి హాజరవ్వనున్న ఆయన.. అనంతరం అదే రోజు సాయ ంత్రం బ్రిటన్ పర్యటనకు వెళ్లనున్నారు. అ క్కడి నుంచి అమెరికాకు వెళ్లనున్నారు. మె ుత్తం 11 రోజుల పాటు సాగే ఈ పర్య టనలో అధికారికంగా పలు సమావేశాలు.. విశ్వ విద్యాలయా ల్లో భేటీలు జరగనున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 11 రోజుల పాటు విదేశాల్లో పర్యటించనున్నారు. సీఎం రేవంత్ ఢిల్లీ లో పార్టీ అత్యున్నత విధాయక మండలి సీడబ్ల్యూసీ సమావేశంలో పాల్గొంటున్నారు. ఆ తరువాత విదేశాలకు వెళ్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా యూకే, యూఎస్ లో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో సీఎం సమావేశమై.. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని కోరనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, పలువురు ఉన్నతాధికారులు కూడా సీఎంతో పాటు వెళ్తున్నారు. 11 రోజుల పర్యటన అనంతరం ఈనెల 30న వారు హైదరాబాద్‌కు చేరుకు ంటారు. యూకే పర్యటనలో భాగంగా



ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్ మరియు లండన్ యూనివర్సిటీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి భేటీ కానున్నారు. అలాగే, ప్రసిద్ధ బ్లావట్నిక్ స్కూల్ ఆఫ్ గవర్నెన్స్‌ను సందర్శించడంతో పాటు, ఎమిరేట్స్ స్టేడియంలో జరిగే ఇంగ్లిష్ ప్రీమియర్ లీగ్ ఫుట్‌బాల్ ప్రెజెంటేషన్‌కు హాజరవుతారు.వరుస సమావేశాలు..ఆయన కానున్నారు.

## పీఎం కేర్స్ ఫండ్‌లో రూ.8,452 కోట్లు..

### రూ.7846 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లతో రూ.469 కోట్ల వడ్డీ!



**న్యూఢిల్లీ :** పీఎం కేర్స్ ఫండ్‌కు సంబంధించిన ఆడిట్ వివరాలు కీలక అంశాలను వెల్లడించాయి. రూ.8,452.06 కోట్ల నిల్వల్లో రూ.7,846.65 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది. ఈ డిపాజిట్లపై రూ.469.38 కోట్ల వడ్డీ వచ్చిందని తేలింది. మరోవైపు.. దేశీయ, విదేశీ విరాళాలు తగ్గాయి. 2024–25లో రూ.479.97 కోట్ల విరాళాలు రాగా.. రూ.87.85 లక్షలే ఖర్చు చేసినట్లు వెల్లడైంది. పీఎం కేర్స్ ఫండ్ ప్రారంభమైనప్పటి నుంచి రూ.14,766.95 కోట్ల విరాళాలు అందగా.. 2024–25 వరకు రూ.8,133.29 కోట్లు ఖర్చయ్యాయి.కరోనా మహమ్మారి వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం అందించేందుకు 2020లో ఏర్పాటు చేసిన పీఎం కేర్స్ ఫండ్ సంబంధించిన 2024–25 ఆర్థిక సంవత్సర ఆడిట్ వివరాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి. ఈ ఆడిట్ రిపోర్ట్ ప్రకారం 2025 మార్చి 31వ తేదీ నాటికి పీఎం కేర్స్ ఫండ్‌లోని మొత్తం నిల్వ రూ.8,452.06 కోట్లకు చేరింది. ఇందులో ఏకంగా రూ.7,846.65 కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఉన్నట్లు నివేదిక పేర్కొంది. 2024–25లో ఫండ్‌కు వచ్చిన మొత్తం రసీదులు రూ.8,452.95 కోట్లుగా నమోదయ్యాయి. అంతకుముందు ఆర్థిక సంవత్సరం 2023–24లో ఈ మొత్తం రూ.7,188.63 కోట్లుగా ఉంది.ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చిన వడ్డీ కూడా పీఎంక కేర్స్ ఫండ్‌కు ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. 2024–25లో వడ్డీ రూపంలో రూ.469.38 కోట్లు వచ్చినట్లు ఆడిట్ వివరాలు వెల్లడిస్తున్నాయి.

### రైతుల ఆదాయాన్ని పెంచడమే

## బ్యాంకుల లక్ష్యం

**: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, ఆగస్టు 19:** స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు కీలక సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని సూచించారు. రుణాలు ఇవ్వడమే కా కుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు. మీఫీజులకు రుణం మంజూరు చేయడమే కాకుండా సకాలంలో నిధులు అందించడం ముఖ్యమని అన్నారు.

# వెనక్కి తగ్గిన విజయ్ సర్కార్..

## విద్యార్థులు నిరసనల్లో పాల్గొనకుండా ఆదేశాలు

**తమిళనాడు:** విజయ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తడంతో తమిళనాడు సర్కార్ వెంటనే దిద్దుబాటు చర్యలు చేపట్టింది. విద్యార్థులు నిరసనలు చేయ కుండా జారీ చేసిన ఆదేశాలను సర్కార్ వెనక్కి తీసుకుంది. వామ పక్ష పార్టీలు, తమిళనాడు కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు విద్యార్థులు దూరంగా ఉండేలా చూడాలని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కాలేజీల ప్రిన్సిపాళ్లకు కళాశాల విద్యా డైరెక్టరేట్ సూచించింది. ఈ ఆదేశాలపై తీవ్ర విమర్శలు రావ డంతో విజయ్ ప్రభుత్వం యూటర్న్ తీసుకుంది. తమిళనాడులో విద్యార్థులు నిరసనలు, ఆందోళన కార్యక్రమాల్లో పాల్గొనకుండా చర్యలు తీసుకోవా లనిజారీ చేసిన ఆదేశాలపై తీవ్ర విమర్శలు రావడంతో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం ప్రభుత్వం వెనక్కి తగ్గింది. నిరసనల నుంచి విద్యార్థులను



దూరంగా ఉంచాలని ఆగస్ట్ 17వ తేదీన తమిళనాడు కాలేజీ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వులను విజయ్ ప్రభుత్వం తాజాగా ఉపసంహరించుకుంది. దీంతో విద్యార్థుల నిరసనలపై విజయ్ సర్కార్ తీసుకున్న నిర్ణయం ఒక్కరో జులోనే మారడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తమిళనాడులోని ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు కళాశాల విద్యా డైరెక్టరేట్(డీసీఈ) నుంచి ఆగస్ట్ 17వ తేదీన కీలక ఆదేశాలు జారీ అయ్యాయి. వామపక్ష పార్టీలు, తమిళనాడు కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టే ఆందోళనలు, నిరసన కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనకుండా చర్యలు తీసుకోవాలని అందులో సూచించారు. పాఠశాల విద్యాశాఖ, ఉన్నత విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో అవసరమైన చర్యలు చేపట్టాలని సర్కార్ ఆదేశించారు.విద్యార్థులు, యువత నిరసన కార్యక్రమాల్లో పాల్గొనకుండా చూసే అంశాన్ని అత్యవసరంగా పరిగణించాలని కూడా ఆ ఆదేశాల్లో విద్యా శాఖ డైరెక్టర్ పేర్కొ న్నారు. అంతేకాకుండా ఆయా ఆదేశించారు.

## బెంగాల్లో భారీ విజయంతో

# సత్తా చాటిన మమత..!

**బెంగాల్ :** పశ్చిమ బెంగాల్లో ఈ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వరుస ఎదురుదెబ్బలు తింటున్న మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీని ఇవాళ ఘన విజయం వరించింది. రాష్ట్రంలో జరిగిన ఓ కీలక ఎన్నికల్లో మమత పార్టీ టీఎంసీ సత్తా చాటు కుంది. అదీ భారీ తేడాతో అధికార బీజేపీని చిత్తు చేసి మరీ ఈ విజయం సాధించింది. దీంతో రాష్ట్రంలో ఇంకా మమత పార్టీ టీఎంసీ బలంగానే ఉందని నిరూపితమై ంది.పశ్చిమ బెంగాల్ బార్ కౌన్సిల్ తాజాగా నిర్వహించిన ఎన్నికల్లో మమతా బెనర్జీ పార్టీ టీఎంసీ సత్తా చాటుకుంది. పార్టీ నిలబెట్టిన 15 మంది అభ్యర్థులు ఇందులో ఘన విజయం సాధించారు. మొత్తం 23 సీట్లకు జరిగిన బార్ కౌన్సిల్ ఎన్నికల్లో మమత పార్టీ ఏకంగా 15 సీట్లు గెల్చుకుంది. ఇప్పటికే ఆయా



సీట్లలో టీఎంసీ లాయర్లే ఉన్నారు. అయితే మరోసారి ఈ స్థానాల్ని మమత ప్రస్తుత పరిస్థితుల్లో నిలబెట్టుకోవడం సంచలనం రేపుతోంది. అంతే కాదు బార్ కౌన్సిల్ పైనా మమత పట్టును ఈ విజయం స్పష్టం చేసింది.పశ్చిమ బెంగాల్‌లో ప్రస్తుతం అధికారంలోకి ఉన్నప్పటికీ, మమత పార్టీ టీఎంసీ నుంచి వరుస ఫిరాయి ంపులతో పైచేయి సాధిస్తున్నప్పటికీ.. సీఎం సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ మాత్రం ఈ ఎన్నికల్లో కేవలం 3 సీట్లకు పరిమితమైంది. గతంలోనూ బీజేపీకి ఇక్కడ 3 సీట్లే ఉన్నాయి. ఇది న్యాయవాద వర్గాల్లో టీఎంసీ ప్రభావం ఇంకా కొనసా గు తోందని సూచిస్తోంది. ఎన్నికలు జరిగిన 23 స్థానాలకు గాను, టీఎంసీ 15 గెలుచుకోగా, బీజేపీ, లెఫ్ట్ ఫ్రంట్ చెరో మూడు, కాంగ్రెస్ రెండు స్థానాలను గెలుచుకున్నాయి. మహిళలకు ఐదు స్థానాలు రిజర్వ్ చేయగా, వాటిలో టీఎంసీ నాలుగు, కాంగ్రెస్ ఒకటి గెలుచుకున్నాయి. టీఎంసీ గెల్చిన అభ్యర్థులంతా మమతా చేసిన వారు విశేషం

## మాజీమంత్రులు హరీశ్‌రావు, తలసాని హౌస్ అరెస్ట్



**హైదరాబాద్, ఆగస్టు 19 :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు సంబంధించిన కోకాపేట్‌లోని నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. సనత్ నగర్‌లోని టిమ్స్ ఆస్పత్రిని సందర్శించేందుకు హరీశ్‌రావు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయనను హౌస్ అరెస్ట్ చేశారు. హరీశ్‌రావు నివాసం వద్ద పోలీసుల బందోబస్తు కొనసాగుతోంది.సనత్‌నగర్ టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు సంబంధించి హరీశ్‌రావు పిలుపునివ్వడంతో పరిస్థితిని పోలీసులు పర్యవేక్షిస్తున్నారు. కోకాపేట్‌లోని ఆయన నివాసం వద్దకు పోలీసులు చేరుకోవడంతో రాజకీయ వర్గాల్లో ఈ పరిణామం చర్చనీయాంశంగా మారింది. హరీశ్‌రావు హౌస్ అరెస్ట్ వార్తతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చెందుతున్నారు.
మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సనత్ నగర్‌లో నూతనంగా ప్రారంభించిన టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని బీఆర్ఎస్ హై కమాండ్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను హౌస్ అరెస్ట్ చేశారు. హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని తెలిపారు. వాస్తవాలను ప్రజలకు తెలిపేందుకు టిమ్స్ హాస్పిటల్‌ను సందర్శించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే, అడ్డుకునేందుకు తమను హౌస్ అరెస్ట్‌లు, అక్రమ నిర్బంధాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.

## అమెరికాలో భారతీయుల ఘనత..

### 1,383 జెండాలతో గిన్నిస్ వరల్డ్ రికార్డు!



**అమెరికా :** అమెరికాలోని న్యూజెర్సీలో భారతీయ–అమెరికన్ సమాజం అరుదైన ఘనత సాధిం చింది. ఫ్లాగ్‌పోల్స్‌పై '250' సంఖ్యను 1,383 అమెరికా జెండాలతో రూపొందించారు. దీనికి గిన్నిస్ వరల్డ్ రికార్డు గుర్తింపు లభి ంచింది. ఈ 250 సంఖ్యను భారతీయ జెం డాలతో చుట్టుముట్టారు. కార్యక్రమంలో భారత కాన్సు లేట్ ప్రతినిధులు, స్థానిక అమెరికా ప్రజాప్రతినిధులు, నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు. భారత్–అమెరికా స్నేహం, భారతీయ–అమెరికన్ సమాజం ఐక్యతకు ఈ రికార్డు ప్రతీకగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.అమెరికాలో నివసిస్తున్న భారతీయుల సత్తా మరోసారి ప్రపంచస్థాయిలో చాటుకుంది. న్యూజెర్సీలోని పార్సిప్పనీ పట్టణంలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం గిన్నిస్ వరల్డ్ రికార్డులో చోటు దక్కించుకుంది. మొత్తం 1,383 అమెరికా జెండాలను ఫ్లాగ్‌పోల్స్‌పై ఏర్పాటు చేసి భారీ స్థాయిలో '250' అనే సంఖ్యను రూపొందించడం ద్వారా 'లార్జెస్ట్ ఫ్లాగ్‌పోల్ నంబర్' విభాగంలో కొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పినట్లు నిర్వాహకులు తెలిపారు.ఆగస్ట్ 15వ తేదీన పార్సిప్పనీ, న్యూజెర్సీలోని వెటరన్స్ మెమోరియల్ పార్క్‌లో ఈ గిన్నిస్ రికార్డ్ కార్యక్రమం నిర్వహించారు. అమెరికా జెండాలతో రూపొందించిన చేశారు.

## వైసీపీ హయాంలో జరిగిన గ్రూప్-1

# అక్రమాలపై కఠిన చర్యలు

**: సీఎం చంద్రబాబు**

**అమరావతి, ఆగస్టు 19:** యువత భవిష్యత్తుతో చెలగాటమాడే ఎలాంటి అక్రమాలనైనా సహించేది లేదని సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ మూల్యాంకనంలో చోటుచేసుకున్న అక్రమాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ పరీక్షల మూల్యాంకనంలో చోటుచేసుకున్న అక్రమాలపై అసెంబ్లీలో చర్చ ముగిసింది. ఈ వ్యవహారంలో అక్రమాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. భవిష్యత్తులో తప్పులు చేయాలంటే భయపడేలా కఠిన శిక్షలు విధించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.గత పాలకుల హయాంలో వ్యవస్థలను భ్రష్టు



పట్టించారనడానికి ఇదో ఉదాహరణ అని సీఎం తెలిపారు. గ్రూప్–1 మూల్యాంకనం విషయంలో కోర్టుల సూచనలు.. ఆదేశాలను కూడా పట్టించుకోకుండా వ్యవహరించారని ఆరోపించారు. ప్రశ్నపత్రాల మూల్యాంకనాన్ని హైదరాబాద్‌లో నిర్వహించడం, హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లడం, కోర్టుకు తప్పుడు అఫిడవిట్ సమర్పించడం వంటి అంశాలను సీఎం ప్రస్తావించారు. కోర్టు ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన నిజనిర్ధారణ కమిటీ, అనంతరం సిట్ దర్యాప్తులో పెద్ద ఎత్తున అక్రమాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. యువత జీవితాలతో ఆడుకోవడం కంటే దారుణం మరొకటి లేదని, ఈ వ్యవహారంలో భాగస్వాములైన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ఏపీపీఎస్సీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేసి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట మైన చర్యలు తీసుకుంటామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. వ్యక్తులు ముఖ్యం కాదని.. వ్యవస్థలు, సమాజం ముఖ్యమని అన్నారు. రాష్ట్ర యువత ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు అం డగా ఉంటామని చెప్పారు. టెక్నాలజీతో పాటు జాతీయ స్థాయి పరీక్షల్లో ఏపీ విద్యార్థులు అద్భుత ఇచ్చారు.

మెదక్ టుడే దిన పత్రిక
గురువారం, 20 ఆగస్టు 2026

# కొల్చారంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం.

**- కార్యకర్తలే నా బలం: ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**





కొల్చారం ఆగస్టు 19( మెదక్ టుడే న్యూస్):
మెదక్ జిల్లా కొల్చారం మండలంలోని బాబా ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా కొనసాగుతున్నానంటే అందుకు బీఆర్ఎస్ కార్యకర్తలే ప్రధాన కారణమని అన్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా ఉంటానని, అవసరమైతే అర్ధరాత్రి అయినా వారి వద్దకు వచ్చి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. "మీరే నా బలం.. మీరే నా ధైర్యం" అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఎమ్మెల్యే విమర్శించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆ హామీని నెరవేర్చలేదని అన్నారు. ప్రజలు మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు పార్టీకి వెన్నెముకలాంటి వారని, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్టులు కాంగ్రెస్ పిరికిపంద చర్య: మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి



అమీన్‌పూర్, ఆగస్టు 19:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలు ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ అగ్రనేతలను అక్రమంగా నిర్బంధిస్తోందని అమీన్‌పూర్ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మండిపడ్డారు. మాజీ మంత్రులు తన్నీరు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లను పోలీసులు హౌస్ అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిలోని వాస్తవ పరిస్థితులు, మౌలిక వసతుల లేమిని పరిశీలించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నేతలను అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తోందని, పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా గొంతుకలను నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల డొల్లతనం ప్రజలకు తెలిసిపోతుందనే ముందస్తు అరెస్టులకు పాల్పడుతున్నారని విమర్శించారు. నిర్బంధాలు, అరెస్టులతో ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాన్ని ఆపలేరని, కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలపై పోరు కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నోరు అదుపులో పెట్టుకోవాలి: అరిగే రమేష్

**-- కబ్జాకోరుగా నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా**
**-- దమ్ముంటే చర్చకు రావాలని సవాల్**





కొల్చారం, ఆగస్టు 19( మెదక్ టుడే న్యూస్ )
కాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ తన కుటుంబంపై నిరాధారమైన ఫిర్యాదులు చేశారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆంజనేయులు గౌడ్ తన స్థాయిని గుర్తించి మాట్లాడాలని సూచించారు. కొల్చారం మండల కేంద్రంలోని బాబా ఫంక్షన్ హాల్లో బుధవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బీఆర్ఎస్ మండల విస్తృత స్థాయి సమావేశంలో అరిగే రమేష్ మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల సమయంలో తన కుటుంబంపై ఆంజనేయులు గౌడ్ కలెక్టర్‌కు 11 సార్లు నిరాధారమైన ఫిర్యాదులు చేశారని ఆరోపించారు. తనను కబ్జాకోరుగా, తన భార్య మద్యం విక్రయిస్తుందని ఆంజనేయులు గౌడ్ ఆరోపణలు చేశారని రమేష్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిపై కూడా పలు సందర్భాల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, ఇకనైనా ఆంజనేయులు గౌడ్ నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు. ప్రజలకు తాను చేసిన సేవలపై చర్చకు రావాలని ఆంజనేయులు గౌడ్‌కు రమేష్ సవాల్ విసిరారు. తనను కబ్జాకోరుగా నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని స్పష్టం చేశారు. అదే విధంగా తన సవాల్‌ను స్వీకరించి చర్చకు వస్తే ఆంజనేయులు గౌడ్‌పై తాను చేసిన ఆరోపణలను నిరూపిస్తానని అన్నారు. ఆంజనేయులు గౌడ్‌ను జిల్లాలో కొందరు 'బ్రోకర్' అని సంబోధిస్తారని రమేష్ ఆరోపించారు. ఈ ఆరోపణలపై ఆంజనేయులు గౌడ్ బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న మండల బీఆర్ఎస్ నాయకులు రమేష్ వ్యాఖ్యలకు మద్దతు తెలిపారు. ఆంజనేయులు గౌడ్ ఇకపై ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయకుండా నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు.

# ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం.. సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం

**పాపన్నపేట మండలం నుంచి ముగ్గురు ఫోటోగ్రాఫర్లకు మెమంటోలు**






పాపన్నపేట,ఆగస్టు,19, మెదక్ టుడే న్యూస్:
ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా తరఫున ప్రతి మండలం నుంచి ముగ్గురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను మెమంటోలతో ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా పాపన్నపేట మండలం నుంచి దాసరి శ్రీకాంత్, పుర శ్రీకాంత్, ఎల్లు రాములులకు మెమంటోలు అందజేశారు. జిల్లా అధ్యక్షులు కంచి ఆనంద్, ప్రధాన కార్యదర్శి బండా చంద్రశేఖర్, కోశాధికారి కూచున శ్రీధర్ చేతుల మీదుగా మెమంటోలు అందజేశారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయం: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- బీరంగూడ సాయికృపా కాలనీలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన**
**- అసంపూర్తి కల్వర్టు పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం**





అమీన్‌పూర్, ఆగస్టు 19:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలోనే తెలుసుకొని, వాటికి శాశ్వత పరిష్కారం చూపడమే తన ప్రథమ ప్రాధాన్యతని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ సాయికృపా కాలనీలో బుధవారం ఉదయం ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో నేరుగా సమావేశమై స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో నిర్మాణంలో ఉన్న కల్వర్టు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఆయన, కల్వర్టు నిర్మాణ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నూతన సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) వ్యవస్థల నిర్మాణానికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. కాలనీ కమ్యూనిటీ హాల్ పనులను సైతం త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రజా సమస్యలను ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్ మల్లేష్, సీనియర్ నాయకులు జగదీష్, గోపాల్‌తో పాటు కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పొలం వద్దే వ్యక్తి మృతి

**- వాంతులు చేసుకుని స్పృహ కోల్పోయిన బోయిని కుమార్**



పాపన్నపేట,ఆగస్టు,19, మెదక్ టుడే న్యూస్:
పాపన్నపేట మండల పరిధిలోని లక్ష్మీనగర్ గ్రామంలో వ్యవసాయ పొలం వద్ద బోయిని కుమార్ (44) అనే వ్యక్తి స్పృహ కోల్పోయి మృతి చెందాడు. కొత్తపల్లి గ్రామానికి చెందిన కుమార్ వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రెండు రోజులుగా లక్ష్మీనగర్‌లోని ఓ వ్యవసాయ పొలంలో పనికివెళ్తున్నాడు. బుధవారం పొలంలో టిఫిన్ చేసిన అనంతరం చేతులు శుభ్రం చేసుకుం టుండగా వాంతులు చేసుకుని ఒక్కసారిగా స్పృహ కోల్పోయాడు. అక్కడున్న వారు 108కు సమాచా రం అందించగా, సిబ్బంది వచ్చి పరిశీలించేసరికి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. గుండెపోటు కారణంగానే మృతి చెంది ఉండొచ్చని కుటుంబీకులు అనుమానం వ్యక్తం చేశారు. మృతుడి భార్య యశోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో చేగుంటలో వన మహోత్సవం



చేగుంట ఆగస్టు 19 మెదక్ టుడే న్యూస్
పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా చేగుంట మండల కేంద్రంలోని సీఎంఆర్ కాలనీ హనుమాన్ ఆలయం వద్ద బుధవారం వనమహోత్సవ కార్యక్రమాన్ని ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలనే లక్ష్యంతో ఆలయ పరిసరాల్లో నక్షత్ర వనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూల మొక్కలు, పచ్చదనాన్ని అందించే మొక్కలను నాటారు. కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటడంతో పాటు వాటికి నీరు పోసి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ఆలయ పరిసరాలు పచ్చదనంతో కళకళలాడేలా మొక్కలను పెంచేందుకు అందరూ కృషి చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని చిన్నప్పటి నుంచి సంరక్షిస్తూ పెద్దవిగా పెంచడం చాలా ముఖ్యం. ప్రతి కుటుంబం తమ పరిసరాల్లో మొక్కలు నాటితే మన గ్రామాలు, పట్టణాలు పచ్చదనంతో నిండుతాయి" అని అన్నారు. మొక్కలు నాటడం వల్ల వాతావరణ సమతుల్యత, స్వచ్ఛమైన గాలి లభిస్తుందని, అందుకే ప్రతి ఒక్కరూ మొక్కల సంరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. ఆలయ పరిసరాలను మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు భవిష్యత్‌లో కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట శ్రీనివాస్ తో పాటు కాలనీవాసులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



**నర్వ ఆగస్టు 19**
మండల కేంద్రంలో చాయాచిత్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం కెమెరా సృష్టికర్త లూయిస్ జాకస్ మాండ్యే దగ్యూరే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో ఛాయాచిత్ర అసోసియేషన్ అధ్యక్షుడు గోకుల్ సింగ్, ఉపాధ్యక్షుడు ఆనందు భాస్కర్ రెడ్డి,రవీందర్ సింగ్ వీరేష్. అశోక్ యాదవ్. అంజి. నరసింహ. తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలి:మండల ప్రత్యేక అధికారి లింగస్వామి.

**- ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం.**



**దౌల్తాబాద్ ఆగస్టు 19**
ఎల్‌నినో ప్రభావంతో రానున్న సెప్టెంబర్‌లో వర్షపాతం గణనీయంగా తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని మండల ప్రత్యేక అధికారి టి.లి ంగస్వామి సూచించారు. బుధవారం దౌల్తాబాద్ రైతు వేదికలో ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థి తులను దృష్టిలో ఉంచుకుని సంప్రదాయ పంట వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, కూరగాయలు, పప్పు ధాన్యాలు తదితర ప్రత్యామ్నాయ పంటల సాగును పెంచాలని సూచించారు. జిల్లాలో ఆయిల్‌పామ్ కర్మాగారం ఏర్పాటు అయినందున రైతులు ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు వచ్చి మొక్కల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.నీటి సంరక్షణకు రైతులు ప్రాధాన్యం ఇవ్వాలని, ఫామ్ పాండ్ల ఏర్పాటుకు వీఎన్‌జీ రాంజీ పథకం కింద 100 శాతం సబ్సిడీ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పొలాల్లో ఫామ్ పాండ్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జలుద్దీన్, ఏవో సాయికిరణ్, సర్పంచులు దుర్గేష్, బండారు , ప్రకాష్, ఏపీవో రాజు, ఏఈవోలు అభిలాష్, నరేష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యసన స్థాయి మెరుగుపడేలా బోధన.

**- సర్వతోముఖాభివృద్ధే ఉపాధ్యాయుల లక్ష్యం: ఎంఈఓ గజ్జెల కనకరాజు.**





**దౌల్తాబాద్ ఆగష్టు 19**
మండల పరిధిలోని ప్రాథమిక స్థాయి పాఠశాలల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలకు మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు హాజరై మాట్లాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ఉపాధ్యాయుల ప్రధాన లక్ష్యమని, విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడంతో పాటు వారి అభ్యసన స్థాయిని మెరుగుపరచడం ఉపాధ్యాయుల కర్తవ్యమని అన్నారు.కాంప్లెక్స్ సమావేశాల్లో చర్చించిన అంశాలను పాఠశాల స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, వారికి అవసరమైన బోధన అందించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలని తెలిపారు.కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అనిల్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులకు అప్పగించిన టాస్కులను విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లా నుంచి ప్రత్యేక బృందాలు పాఠశాలలను సందర్శించనున్నందున పాఠశాలకు సంబంధించిన ప్రతి సమాచారాన్ని ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్లు సర్దార్ హుస్సేన్, త్యాగరాజు, మెహరాజ్‌బేగం, సీఆర్పీలు రాజు, చంద్రమౌళి కుమార్‌తో పాటు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా ఫార్మకాలజీ దినోత్సవం

**- అతిథిగా పాల్గొని, కీలకోపన్యాసం చేసిన ఐఐసీటీ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్**





**పటాన్‌చెరు, ఆగస్టు 19:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ (జీఎస్పీ), 'మెరుగైన ఆరోగ్యం కోసం ఔషధ ఆష్కరణను ప్రోత్సహించడం' అనే ఇతివృత్తంతో రెండవ జాతీయ ఫార్మకాలజీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. భారతీయ ఫార్మకాలజీ వ్యవస్థాపకుడైన కల్నల్ ఆర్.ఎన్.చోప్రాను స్మరిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం, ఔషధ ఆవిష్కరణను ముందుకు తీసుకెళ్లడంలో, ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడంలో ఫార్మకాలజీ పోషిస్తున్న కీలక పాత్రను ప్రముఖంగా చాటింది.హైదరాబాదులోని సీఎస్ఐఆర్–ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (ఐఐసీటీ) ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డాక్టర్ కృష్ణమూర్తి శ్రీనివాసన్ ముఖ్య అతిథిగా హాజరై, ఈ–అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని వర్చువల్ గా ప్రారంభించారు. 'ఔషధ ఆవిష్కణలో ప్రీక్లినికల్ ఫార్మకాలజీ: అంతర్దృష్టులు, సవాళ్లు, పురోగతులు, అవకాశాలు' అనే అంశంపై ఆయన ప్రసంగిస్తూ, ఔషధ ఆవిష్కణ, ప్రీక్లినికల్ నమూనాలు సమర్థత, భద్రత, ఎక్స్ పోజర్, అభివృద్ధి చెందుతున్న విధానాలు, పరిశోధనను సమర్థవంతమైన మందులుగా మార్చడంలో ఎదురయ్యే సవాళ్లపై విలువైన అంతర్దృష్టులను పంచుకున్నారు. వర్ధమాన ఫార్మసిస్టులు నూతన ఆవిష్కరణలను స్వీకరించాలని, శ్రేష్ఠతను సాధించాలని, ఫార్మాస్యూటికల్ పరిశోధన, ఆరోగ్య సంరక్షణకు అర్థవంతంగా దోహదపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఫార్మకాలజిస్టుల పాత్రను ప్రముఖంగా ప్రస్తావిస్తూ, మెరుగైన ఆధారాలు, మెరుగైన నిర్ణయాలు, వేగవంతమైన అనువాదం, మెరుగైన ఆరోగ్యాన్ని సాధించడమే అంతిమ లక్ష్యమని ఆయన అన్నారు. 'ఔషధ ఆవిష్కరణను మెరుగైన ఆరోగ్యం కోసం ఆధారాలుగా మార్చే వారధియే ప్రీక్లినికల్ ఫార్మకాలజీ' అని ఆయన పేర్కొన్నారు.ఈ వేడుకలలో భాగంగా, ఫార్మకాలజీ, ఔషధ ఆవిష్కరణకు సంబంధించిన అంశాలపై ఒక ఈ–పోస్టర్ ప్రజెంటేషన్ నిర్వహించారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, పరిశోధకులు చురుకుగా పాల్గొని తమ జ్ఞానాన్ని, సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ పోటీ కోసం జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వచ్చిన 120కి పైగా ఈ–పోస్టర్లను పరిశీలించి, వాటిలో మూడు అత్యుత్తమైన వాటిగా ఎంపిక చేసి, ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతు లతో పాటు జ్ఞాపికలు, ఐదు వేలు, మూడు వేలు, రెండు వేల రూపాయల నగదు పురస్కారాలను అందజేశారు.ఈ కార్యక్రమం, విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకులు తదితరులు ప్రముఖ నిపుణులతో సంభాషించడానికి, ఫార్మకాలజీ, ఫార్మాస్యూటికల్ పరిశోధనలలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలు, సవాళ్లపై అవగాహన పొందడానికి ఒక ఆసక్తికరమైన వేదికను అందించింది.బీ.ఫార్మసీ చివరి ఏడాది విద్యార్థిని రిధిమ స్వాగత నృత్యంతో కార్యక్రమం ప్రారంభం కాగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ సోనియా రాణి స్వాగతోపన్యాసం చేశారు. స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్, కార్యక్రమ ఛైర్ పర్సన్ ప్రొఫెసర్ జి.శివకుమార్, అతిథిని సత్కరించి, వందన సమర్పణ చేశారు. శాస్త్రీయ ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో, మెరుగైన ఆరోగ్య ఫలితాల కోసం సురక్షితమైన, మరింత ప్రభావవంతమైన ఔషధాలను అభివృద్ధి చేయడంలో ఫార్మకాలజీ ప్రాముఖ్యతను ఈ వేడుక పునరుద్ఘాటించింది.

# కస్టమర్లకు నాణ్యమైన సర్వీస్ అందించాలి

**- మాజీమంత్రి హరీశ్ రావు**
**- అమీన్‌పూర్‌లో రుద్ర విల్లాస్ టీ పాయింట్ ప్రారంభం**





**అమీన్‌పూర్, ఆగస్టు 19:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ పరిధిలోని సుల్తాన్ పూర్ మెడికల్ డివైస్ చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన రుద్ర విల్లాస్ టీ పాయింట్‌ను మాజీ మంత్రి, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కస్టమర్లకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన సర్వీస్‌ను అందించి, వారి అభిమానాన్ని పొందుతూ వ్యాపారాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులకు ఆకాంక్షించారు. అనంతరం హోటల్ నిర్వాహకులు ముఖ్య అతిథిగా విచ్చేసిన హరీష్ రావును ప్రత్యేకంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, స్థానిక మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, హోటల్ నిర్వాహకులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్‌కు వెన్నెముక: నీలం మధు ముదిరాజ్

**- పటాన్‌చెరులో ఘనంగా 'సంఘటన్ సృజన్ అభియాన్'**
**- బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి పిలుపు**





**పటాన్‌చెరు, ఆగస్టు 19:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్‌ను మరింత పటిష్టం చేసి ప్రజలకు చేరువ చేయడమే 'సంఘటన్ సృజన్ అభియాన్' ప్రధాన లక్ష్యమని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ నీలం మధు ముదిరాజ్ స్పష్టం చేశారు. బుధవారం పటాన్‌చెరు అశోక్ నగర్‌లోని సితార హోటల్‌లో నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.డీసీసీ అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా నిర్వహించిన ఈ భేటీకి ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ దీపక్ రాథోర్, పీసీసీ అబ్జర్వర్ శ్రీనివాస్ బాబు హాజరై స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పదాధికారుల నుంచి ప్రత్యేకంగా అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, ప్రతి నాయకుడికి బాధ్యత, అన్ని స్థాయిల్లో సరైన సమన్వయం ఉన్నప్పుడే పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ శ్రేణులు ఎల్లప్పుడూ ముందుండాలని సూచించారు. రాబోయే రోజుల్లో పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పనిచే యాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథా లయ సంస్థ చైర్మన్ రియాజ్, మహిళా కమిషన్ మాజీ చైర్మన్ నేరెళ్ల శారదతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# హరీష్ రావు గృహనిర్బంధం దుర్మార్గం: ఆదర్శ్ రెడ్డి ధ్వజం





**పటాన్‌చెరు, ఆగస్టు 19: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సనత్‌నగర్ టిమ్స్ (తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) ఆసుపత్రి సందర్శనకు బయలుదేరిన మాజీ మంత్రి, భారత్ రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు తన్నీరు హరీష్ రావును పోలీసులు గృహనిర్బంధం చేయడాన్ని పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఆదర్శ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిమ్స్ ఆసుపత్రిని నిర్మించింది తానేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నప్పుడు, అక్కడి పరిస్థితులను పరిశీలించేందుకు వెళ్తున్న ప్రతిపక్ష నాయకులను ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ఆసుపత్రిలోని అసలు వాస్తవాలు, లోపాలు ప్రజలకు తెలుస్తాయనే భయంతోనే ప్రభుత్వం అక్రమ నిర్బంధాలకు పాల్పడుతోందని మండిపడ్డారు. అనంతరం పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావును కలిసి తమ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ అంశంపై శాసనసభ్యుడు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లే తొందరలో ఎలాంటి కనీస వసతులు, వైద్య సౌకర్యాలు కల్పించకుండానే సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిని హడావుడిగా ప్రారంభించారని ఆరోపించారు. ఈ విలేకరుల సమావేశంలో శాసనమండలి సభ్యుడు దాసోజు శ్రవణ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ మండల ఏవో అఖిల రెడ్డి



**లింగంపల్లి:** మండల పరిధిలోని కుమార్ లింగంపల్లి గ్రామంలో బుధవారం రోజున పత్తి పంటలను జిల్లా వ్యవసాయ అధికారి (ణూూ) పరిశీలించారు. ఈ సందర్భంగా పత్తి రైతులతో మాట్లాడి పంట యాజమాన్య పద్ధతులు, ప్రస్తుత పంట పరిస్థితి, చీడపీడలు మరియు తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరంగా చర్చించారుపత్తి పంటలో చీడపీడలు, తెగుళ్లను ప్రారంభ దశలోనే గుర్తించి, వ్యవసాయ శాఖ సూచనల మేరకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. అవసరానికి అనుగుణంగా పురుగుమందులు, నివారణ చర్యలను శాస్త్రీయ పద్ధతిలో చేపట్టాలని తెలిపారుఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సి. అఖిల రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి క్రాంతి కుమార్, పత్తి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి డీసీసీ అధ్యక్ష పదవికి పటాన్‌చెరులో అభిప్రాయ సేకరణ

**- క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతమే లక్ష్యం:**

**ఏఐసీసీ, టీపీసీసీ పరిశీలకులు**

**పటాన్‌చెరు కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జోరుగా సాగిన కసరత్తు**





**పటాన్‌చెరు, ఆగస్టు 19:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గ కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తల నుంచి విస్తృత స్థాయి అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి పార్టీ శ్రేణుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, టీపీసీసీ పరిశీలకులు రియాజ్, నెరేళ్ల శారద ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల చైర్మన్లు, ముఖ్య కార్యకర్తలతో పరిశీలకులు ముఖాముఖి సమావేశమయ్యారు. డీసీసీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తే పార్టీ మరింత బలోపేతం అవుతుందనే అంశంపై శ్రేణుల నుంచి లిఖితపూర్వకంగా, వ్యక్తిగతంగా అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ అధిష్టానం ప్రజాస్వామ్యబద్ధంగా, క్షేత్రస్థాయి కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ నూతన కమిటీలను నియమించేందుకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. పార్టీ కష్టకాలంలో నిలబడి, నిరంతరం ప్రజల్లో ఉంటూ, కేడర్‌ను సమన్వయం చేసుకునే సమర్థులైన నాయకుడిని డీసీసీ అధ్యక్ష పదవికి ఎంపిక చేయడమే లక్ష్యమని స్పష్టం చేశారు. సేకరించిన అభిప్రాయాలను నివేదిక రూపంలో పీసీసీ, ఏఐసీసీ నాయకత్వానికి సమర్పిస్తామని వెల్లడించారు. కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... జిల్లాలో పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్టం చేయడానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి డీసీసీ అధ్యక్షుడి పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కార్యకర్తలందరూ కట్టుబడి ఉండి, సమష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి నీలం మధు, సంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివా నందం, అమీన్పూర్ పట్టణ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొల్లూరు భరత్, తెల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, రవీందర్, పార్టీ మండల అధ్యక్షులు, యువజన, మహిళా, విద్యార్థి విభాగాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పాల్గొన్నారు.

# అర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత




**వలిగొండ ఆగస్టు 19**
మండల పరిధిలోని పహిల్వాన్ పూర్ గ్రామానికి చెందిన దొడ్డి ఎంకమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. వారి యొక్కకుటుంబ సభ్యులకి ూజీ= ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గ్రామ యువత పాల్గొన్నారు.

# జోరుగా రేషన్ బియ్యం అక్రమ దందా

- ప్రభుత్వ పథకం దళారుల పాలు
- జిల్లాల నుండి అక్రమంగా తరలి వెళ్తున్న పేదల బియ్యం
- అక్రమంగా తరలి వెలుతున్న రేషన్ బియ్యం దందా ను అరికట్టాలని డిమాండ్లు
- మంగళపల్లి (బొంగులూరు గేట్,
- పెద్ద అంబర్పేట్, హయత్ నగర్, చంపాపేట్, బాలాపూర్, జలపల్లి, తుర్కయంజాల్ కట్టకింద, షామీర్పేట్, చర్లపల్లి, జవహర్ నగర్, సిద్దిపేట లోని రామారాం, మేడ్చల్ లలో రేషన్ బియ్యం దందా గోడౌన్లు





**హైదరాబాద్,ఆగస్టు,19, మెదక్ టుడే న్యూస్:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదల రేషన్ బియ్యం పక్కదారి పడుతుంది. పేదల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకందళారుల పాలవుతూ కోట్ల దందా నడుస్తుందన్న ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మేడ్చల్ మల్కాజ్గిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుండి ఇతర రాష్ట్రాలకు సివిల్ సప్లై అధికారుల సహాయ సహకారాలతో పేదల బియ్యం ను తరలిస్తూ కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారు. శామీర్పేట నుండి 270 క్వింటాళ్ల బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రమైన గుజరాత్ కు తరలిస్తుండగా మేడ్చల్ జిల్లా డబిల్ పూర్ గ్రామంలో వద్ద 44 జాతీయ రహదారిపై పోలీసులు పౌర సరఫరాల అధికారులు పట్టుకొని కేసులు నమోదు చేశారంటే ఎంత తీవ్రంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. జిల్లాలలో జోరుగా పీడీఎస్ బియ్యం అక్రమంగా తరలిపోతుంది అనడానికి ఈ ఘటననే ఉదాహరణగా చెప్పవచ్చు. కొంతమంది అధికారుల కనుసైగల్లో పేదల నోట్లో మట్టి కొడుతూ వారికి కేటాయించాల్సిన బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేదలు మూడు పూటలు కడుపునిండా తినాలన్న ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక మంచి సంకల్పంతో ఉచితంగా పీడీఎస్ బియ్యాన్ని అందిస్తుంటే 3 నెలల బియ్యం ఒకేసారి ఇవ్వడంతో దళారులు పక్కదారి పట్టించడం క్షమించరాని నేరంగా భావించాల్సి ఉందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వారిపై సివిల్ సప్లై కమిషనర్ కఠినంగా వ్యవహరిస్తేనే ఈ దందా ఆగుతుందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు.

**గుట్టు చప్పుడు కాకుండా సాగుతున్న దందా**
ముఖ్యంగా రంగారెడ్డి,మేడ్చల్ మల్కాజిగిరి, హైదరాబాద్ జిల్లాలలో రేషన్ బియ్యం దందా గుట్టు చప్పుడు కాకుండా సాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అక్రమ రేషన్ బియ్యం దందా ను అరికట్టేందుకు కొంతమంది అధికారులు మాత్రమే ఎన్ని ప్రయత్నాలు చేసినా ఈ అక్రమ దందా మాత్రం ఆగడం లేదని విమర్శలు ఉన్నాయి. ఎందుకంటే సివిల్ సప్లై అధికారులు కొంతమంది ఈ దందాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ భారీ స్థాయిలో మామూళ్లు తీసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. సివిల్ సప్లై శాఖలో కేవలం సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు మాత్రమే వీటికి అడుకట్ట వేస్తున్నారు. కొన్ని జిల్లాలలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు కూడా మానంగా ఉంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఒక పక్క ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్పటికీ అక్రమ రేషన్ బియ్యం దందాకు అసలు బ్రేకులు పడడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఒకపక్క పోలీసులు, పౌర సరఫరా శాఖ అధికారులు, ఎస్ఓటి పోలీసులు రేషన్ దందాపై దాడులు చేస్తున్నప్పటికీ దందా మాత్రం మూడు పువ్వులు ఆరు కాయలుగా హద్దు అదుపు లేకుండా షరా మామూలే అన్న చందంగా తయారైంది.

**మొదటి వారంలోనే దందా కొనసాగింపు**
ప్రతినెల మొదటి వారంలోనే అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొదటి వారంలోనే ప్రభుత్వం ప్రజలకు రేషన్ బియ్యం అందిస్తుంది. ఇదే సమయంలో రేషన్ బియ్యం కొనుగోలు చేస్తామంటూ దళారులు ఇంటింటికి వెళ్లి దందాకు తెర లేపుతున్నారని విమర్శలు ఉన్నాయి. అదే కాకుండా చాలా వరకు డైరెక్ట్‌గా డీలర్ల నుండి బస్తాలు సరఫరా అవుతున్నాయని దానికి తోడు ఏకంగా గోడౌన్ లో నుండి కూడా అక్రమంగా మాఫియా చేతికి రేషన్ బియ్యం వెళ్లడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఉచితంగా వచ్చిన రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకే కొనుగోలు చేసి ఎక్కువ ధరకు రైస్ మిల్లులకు అమ్ముకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**పీడీ యాక్ట్ పెడుతున్న జంకని దళారులు**
రేషన్ బియ్యం పక్క దారి పట్టిస్తే పీడీ యాక్ట్ పెడతామని అధికారులు హెచ్చరించిన దళారులు జంకడం లేదని తెలుస్తుంది. ముఖ్యంగా పెద్ద అంబర్పేట్, హయత్ నగర్, చంపాపేట్, బాలాపూర్, జలపల్లి, మంగళ్ పల్లి (బొంగులూరు గేట్) తుర్కయంజాల్ కట్టకింద, షామీర్పేట్, చర్లపల్లి, జవహర్ నగర్, సిద్ధిపేట లోని రామారాం, మేడ్చల్ లలో రేషన్ బియ్యం దందా గోడౌన్లు చాలా ఉన్నాయి. వీటిపై గతంలో సివిల్ సప్లై టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి పట్టుకున్న తిరిగి రెండు రోజులకె దండ ఎదేచ్ఛగా నిర్వహించడం జరుగుతుందని ఇక ఆగస్టు నెల లో 3 నెలలకు సంబంధించిన రేషన్ బియ్యం ఒకేసారి ఇవ్వడంతో ఈ దందా మరింత జోరుగా సాగుతుందని అయినా సివిల్ సప్లై అధికారులు ఇప్పటివరకు అదే గోడౌన్ లో అడ్డాలపై దాడి చేయకపోవడం పలు అనుమానాలకు తాగేస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుండి కొనుగోలు చేస్తే రైస్ మిల్లులకు తాళం వేస్తామని పౌర సరఫరాల శాఖ హెచ్చరించిన పరిస్థితుల్లో కూడా అసలు మార్పు రావడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలలో సేకరించిన పేదల బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ కోట్లలో సొమ్ము చేసుకుంటున్నారని, అక్రమ రేషన్ బియ్యం తరలింపు దందాపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొని సంబంధిత అధికారుల నిఘా పెంచి దళారుల ఆటలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా:



**చిట్యాల, ఆగస్టు 19**
చిట్యాల మండల గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు తీర్చాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు అమలుచేసి కార్మిక హక్కులను కాపాడాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ డిమాండ్ చేశారు. బుధవారం చిట్యాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్మికుల ధర్నాలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏళ్ల తరబడి గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. దీర్ఘకాలంగా సేవలందిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులపై భారం పెంచుతున్న మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, అర్హులైన కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతకుముందు కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీఓ జె. పాండు, ఎంపీఓ కోటేష్, సూపరింటెండెంట్ మనోహర్‌కు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా కమిటీ సభ్యురాలు మంకాల బాలమ్మ, జిల్లా కమిటీ సభ్యులు సిరిపంగి యాదయ్య, యూనియన్ మండల నాయకులు చిరుమర్తి బిక్షపతి, గుర్రం లింగస్వామి, అరూరి మల్లేష్, నర్సింహా, స్వరూప, సువర్ణ, నిర్మల, సుజాత, అండాలు, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..